కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : ఎస్సై ఝాన్సీ

చిన్నగూడూరు, ఏప్రిల్ 11 : ఓటర్లు రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఎస్సై ఝాన్సీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండల కేంద్రం, గుండంరాజుపల్లి, మంగోరిగూడెం గ్రామా ల్లో సీఆర్పీఎఫ్ జవాన్లతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో గొడవలు, అల్లర్లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది మోహన్, సిఆర్పీఫ్ జవాన్లు పాల్గొన్నారు.

మల్లాయకుంట తండాలో ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలు

ముమ్మరంగా 'ఉపాధి' పనులు

డోర్నకల్, ఏప్రిల్ 11: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు ఊపందుకున్నాయి. వ్యవసాయ పనులు దాదాపుగా ముగియడంతో కూలీలు ఉపాధి పనికి వెళ్తున్నారు. డోర్నకల్ మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. యాసంగి సాగు చేసిన వరి, మక్కజొన్న, పెసర, మినుము, బొబ్బెర, జొన్న పంటలు చేతికందడంతో కూలీలు తెల్లవారు జామునే పలుగు, పార, తట్టలు పట్టుకొని ఉపాధి పనులకు వెళ్తున్నారు. ఉపాధి పనులకు కూలీలకు సంఖ్య పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు ఏపీవో పార్థసారథి సూచించారు. గతేడాది కూలీ రేటు రూ.272 ఉండగా ప్రభుత్వం రూ.300కు పెంచింది. అదనంగా రూ.28 పెంచడంతో ఇచ్చిన కొలతల ప్రకారం పని చేస్తే గిట్టుబాటు కూలీ వస్తుందని అధికారులు సూచిస్తున్నారు. డోర్నకల్ మండలంలోని 3000 మంది కూలీలు పనులకు వస్తున్నారు. ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనులకు వెళ్తున్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు టెంట్లు, తాగు నీరు, వైద్య సిబ్బంది మెడికల్ కిట్టు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. ఉపాధి పనులను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో పార్థసారథి నిరంతరం పరిశీలించి, పలు సూచనలు చేస్తున్నారు.

'ఉపాధి' పనులను వినియోగించుకోవాలి

ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం కూలీ రేటు రూ.300 కు పెంచింది. ఉపాధి పనుల ప్రదేశాల్లో కూలీలకు సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఉపాధి కార్డుతో ప్రభుత్వ పథకాలు లబ్ధి జరుగుతుంది. కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి రావాలి.

– పార్థసారథి, ఏపీవో, డోర్నకల్

- ఈద్గా, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- అలయ్ బలయ్ తీసుకొని ఈద్ ముబారక్ తెలుపుకొని..
- మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన పండుగ
- శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

భక్తిశ్రద్ధలతో రంజాన్

మహబూబాబాద్‌లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు, (ఇన్‌సెట్) ఖురాన్‌లోని వ్యాఖ్యలను బోధిస్తున్న మతగురువు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నెల రోజులపాటు అత్యంత పవిత్రంగా ఉపవాసాలు చేసి చివరిరోజు పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయాన్నే జిల్లా కేంద్రంతో పాటు, మండలాల్లోని ముస్లింలు ఈద్గాలు, మసీదుల్లో మత గురువుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలాయ్ బాలాయ్ తీసుకొని ఈద్ ముబాకర్ తెలుపుకున్నారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పండుగ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన సెమియాలను బంధుమిత్రులతో కలిసి ఆరగించారు. ఈ క్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. రంజాన్ మత సామరస్యానిక ప్రతీకగా నిలుస్తుందన్నారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని జూనియర్ కళాశాల పక్కన ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముస్లింలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందూ, ముస్లింలు సోదర భావంతో కలిసి ప్రార్థనలు చేసి ఈద్ ముబారక్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రార్థనలో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వేడుకల్లో పాల్గొని మాజీ ముస్లింలు స్వీట్లు పంపిణీతో పాటు అన్నదానం చేశారు. మరిపెడలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ ఇంట్లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జిల్లా నాయకులు రామడుగు అచ్చుత్ రావు, పురపాలిక కౌన్సిలర్లు పానుగోత్ వెంకన్న, కిషన్, మతీరాం, పద్మశాళీ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: వేడుకలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మరిపెడలో పాల్గొన్న నవీన్‌రావు

అలయ్ బలయ్ తీసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

కార్పొరేట్ సంస్థలకు తొత్తు బీజేపీ

- ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

కొత్తగూడ, ఏప్రిల్ 11 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కార్పొరేట్ సంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మండలంలోని వేలుబెల్లి గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గుజరాత్‌లోని బడాబడా వ్యాపారులతో బీజేపీ చేతులు కలిపిందని, బీజేపీ హయాంలో ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బయపెట్టి, కేసులు పెట్టి బీజేపీలో చేర్చుకునే విధంగా మోదీ సర్కార్ ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ప్రజలపై పన్నుల భారం మోపడమే కాకుండా, టెక్నాలజీ పెరిగిందని చెప్పుకొనే మోదీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ 70 రోజులు విధించి తన ప్రచారం కోసం ప్రజలకు ఆటంకం కలిగిస్తోందన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకు జాతీయ సంపదను దోచిపెడుతూ, బీఎస్ఎన్ఎల్ వంటి సంస్థలను అమ్మకాలకు పెడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్, పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి, మలెల్ల రణధీర్, నాయకులు చల్లా నారాయణరెడ్డి, మొగిళి, వెంకన్న పాల్గొన్నారు.

డోర్నకల్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

చిన్నగూడూరు: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఇనుగుర్తి: నివాళులర్పిస్తున్న నాయకులు

జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న కిషన్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడారు. మొదటిసారిగా మహిళా విద్య, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అనంతరం ఎస్సీ స్టడీ సెంటర్ విద్యార్థులకు పూలే, అంబేద్కర్ పుస్తకాలను అందజేశారు. న్యాయవాది వాసం ఆనంద్, యాలాద్రి, ధనలక్ష్మి, వీరభద్రం, వినోద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే

తొర్రూరు: సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశానికి కమిటీ కోఆర్డినేటర్ దళితరత్న సోమవారం ఐలయ్య అధ్యక్షత వహించారు. పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మహంకాళి బుచ్చయ్య, కుర్ర శ్రీనివాస్, బుధారపు శ్రీనివాస్, కిషన్‌నాయక్, రాయిశెట్టి వెంకన్న, కొత్తపల్లి రవి, ఉపేందర్, సుంచు సంతోష్, వెంకటనారాయణగౌడ్, మల్లేశం గౌడ్, కొమురయ్య, వెంకన్న, వెంకన్నయాదవ్, ఈశ్వర్, రాజశేఖర్, శేఖర్, శంకర్, సోమదాసు, సోమయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

నర్సింహులపేట: జ్యోతిరావు పూలే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కేవీపీఎస్ నాయకుడు మందు యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి ఆయన నివాళులర్పించి మాట్లాడారు. గుండాల భిక్షం, వీరన్న, వెంకన్న ఉన్నారు.

కేసముద్రంలో ఘనంగా..

కేసముద్రం: జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండలంలో వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్లం నాగేశ్వరరావు, దాసు నాయక్, రవి, కృష్ణమూర్తి, సంజీవ, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే

చిన్నగూడూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రహీంపాషా, నామ రాజు, వీరప్పయ్య, సుధాకర్, దొంగరి నర్సయ్య, జీవన్, వీరన్న, లింగయ్య పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి ప్రధాత

పెద్దవంగర: బడుగు, బలహీన వర్గాల భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్ష, కార్యదర్శులు రంగు మురళీగౌడ్, ఓరిగంటి సతీశ్‌గౌడ్ అన్నా రు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ వేణు, మండల నాయకులు సీతారాం, శ్రీనివాస్, వెంకన్న, రవీందర్‌రెడ్డి, రాజుయాదవ్, సోమన్న నాయక్, నగేశ్, పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

డోర్నకల్‌లో జయంత్యుత్సవాలు

డోర్నకల్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యాసాగర్, సీతారాములు, సాయిబాబు, తోట రమేశ్, వీరన్న, రత్నం, రాములు, కనకరాజు, కృష్ణ, మోహన్, సంపత్, రవీందర్ పాల్గొన్నారు.

తొర్రూరు: నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు

నర్సింహులపేట : నివాళులర్పిస్తున్న నాయకులు

గార్లలో వేడుకలు

గార్ల: మండల కేంద్రంలోని పూలే జయంతి వేడుకలను సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కందునూరి శ్రీనివాస్, అంటి వీరస్వామి, అలవాల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, మాహేశ్వరరావు, వీరభద్రం, కోటయ్య, సాయి, అంజయ్య, రమేశ్, నాగేశ్వరరావు, సంపత్ పాల్గొన్నారు.

మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే

ఇనుగుర్తి: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పప్పుల వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో దీకొండ వెంకన్న, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, పింగిళి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య, కొట్టం మహేందర్‌రెడ్డి, మహంకాళి సలీం, గోపందాసు కృష్ణ పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగిద్దాం

నెల్లికుదురు: జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల కార్యదర్శి కారం ప్రశాంత్, పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తిలక్ బాబు, గుండెపాక ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ యాదగిరిరెడ్డి, విజయ్ యాదవ్, వెన్నాకుల శ్రీనివాస్, మానేందర్, పూర్ణచందర్, రెహమాన్, పులి రామచంద్రు, క్రాంతిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, సంజీవ పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

నర్సింహులపేట: జ్యోతిరావు పూలే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కేవీపీఎస్ నాయకుడు మందు యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి ఆయన నివాళులర్పించి మాట్లాడారు. గుండాల భిక్షం, వీరన్న, వెంకన్న ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చిన్నగూడూరు, ఏప్రిల్ 11: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన ధర్మసోత్ మాన్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి మృతదేహానికి డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, తండావాసులు తదితరులు ఉన్నారు.

ముతమ్మ మృతదేహానికి పూలమాల వేస్తున్న సీపీఐ నాయకులు

తెలంగాణ పోరాట యోధురాలు ముత్తమ్మ మృతి

తొర్రూరు, ఏప్రిల్ 11: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మొగుళ్లపల్లి ముత్తమ్మ (92) గురువారం ఉదయం మృతి చెందారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఓమ భిక్షపతి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఘనపురం లక్ష్మణ, పార్టీ అమ్మపురం గ్రామ నాయకుడు పబ్బోజు ఏకాంతాచారి, వెంకటాపురం మాజీ సర్పంచ్ లింగన్నగౌడ్ ముత్తమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండపల్లి గోపాల్‌రావు నాయకత్వంలో మొగుళ్లపల్లి మల్లయ్య, ముత్తమ్మ రజాకారులకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపారన్నారు. అటువంటి పోరాట యోధురాలు మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

డోర్నకల్, ఏప్రిల్ 11: రోడ్డుపై ఘర్షణ జరగడంతో ఇరువర్గాల వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్‌రావు గురువారం తెలిపారు. డోర్నకల్ పట్టణానికి చెందిన సుశీల్‌కుమార్ జైన్, అభిషేక్ జైన్‌తో పాటు అమ్మపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణకు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఇరువురు ఫిర్యాదులు అందజేయగా సుశీల్‌కుమార్ జైన్, అభిషేక్ జైన్, సత్య నారాయణపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కాలిన మక్కజొన్న పంటను చూపుతూ రోదిస్తున్న రైతు భద్రునాయక్

షార్ట్ సర్క్యూట్‌తో మక్కజొన్న పంట దగ్ధం

గూడూరు, ఏప్రిల్11: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మక్కజొన్న పంట దగ్ధమైన ఘటన గురువారం మధ్యాహ్నం మండలంలోని జంగుతండాలో జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు మూడు భద్రు నాయక్ తనకున్న రెండెకరాల చెలుకలో మక్కజొన్న పంట వేశాడు. పంటను కోసి ఆరబెట్టేందుకు రెండ్రోజులుగా మక్కజొన్న కంకులు తెంపుతున్నాడు. ఈ క్రమంలో చేనుకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మొత్తం పంట కాలిపోయింది. దీంతో ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చే సమయంలో పంట అగ్నికి ఆహుతి కావడంతో లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



మృతి చెందిన ఎద్దు వద్ద రోదిస్తున్న రమేశ్

ఇనుగుర్తి, ఏప్రిల్ 11: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలోని తారాసింగ్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కాశీరామ్ తండాలో గురువారం సాయంత్రం జరిగింది. బాధిత రైతు బానోత్ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తన కాడెద్దు పశుగ్రాసం మేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో షాక్‌కు గురై బావిలో పడి మృతి చెందిందని తెలిపాడు. ఎద్దు విలువ రూ.70వేలు ఉంటుందని పేర్కొంటూ రమేశ్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

చెరువులో పడి ఒకరి..

పెద్దవంగర, ఏప్రిల్ 11: చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నవంగర గ్రామంలో గురువారం జరిగింది. ఎస్సై బీ మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పబ్బతి రామచంద్రు(65) బుధవారం గడ్డి కోసేందుకు ఇంటి నుంచి వెళ్లి సాయంత్రమైనా తిరిగి రాలేదు. దీంతో ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో గురువారం ఉదయం గ్రామ సమీపంలోని చెరువు వద్ద దుస్తులను గుర్తించిన గ్రామస్తులు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు చెరువులో వెతకగా మృతదేహం లభించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

గార్ల, ఏప్రిల్ 11: అక్రమంగా నిల్వచేసిన పీడీఎస్ బియ్యాన్ని గార్ల పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంపురం గ్రామానికి చెందిన లచ్చమ్మ ఇంట్లో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేశారు. 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. బియ్యం విలువ రూ.15 వేలు ఉంటుందని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

ప్రలోబాలకు కళాకారులు లొంగొద్దు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 11 : పాలకవర్గాల ప్రలోబాలకు కళాకారులు లొంగొద్దని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి ఈర్ల వెంకన్న అన్నారు. గురువారం పట్టణంలోని కళాకారుడు కానూరి వెంకటేశ్వర్లు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రై తాంగ పోరాటంలో అనేక పోరాటాలు చేసి ఎంతో మంది కళాకారులను చైతన్యం చేసిన వెంకటేశ్వర్లు అని కొనియాడారు. రవి, కట్టయ్య, యాకయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.